పాలీసెట్‌కు ఏర్పాట్లు పూర్తి

మేడ్చల్, మే 11 : పాలీసెట్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు మేడ్చల్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ అరుంధతి తెలిపారు. ఈనెల 13వ తేదీన ఉదయం 11 నుంచి మధ్యాహ్నం1.30 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. మేడ్చల్లో 8 కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల, స్ఫూర్తి జూనియర్ కళాశాల, ఎన్ఎస్ఆర్ జూనియర్కళాశాల, హైటెక్ మోడ్రన్ స్కూల్, హైటెక్ మోడల్ స్కూల్, ఆక్స్ఫర్డ్ హైస్కూల్, ఎస్ఎస్పీ హైస్కూల్, ఢిల్లీ వరల్డ్ స్కూల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్ష కేంద్రంలోనికివిద్యార్థులను ఒక గంటల ముందుగానే అనుమతిస్తామని, ఓఎంఆర్ షీట్ని రెండు వైపులా పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. విద్యార్థులు హెచ్బీ పెన్సిల్, ఎరైజర్, బ్లూ లేదా బ్లాక్పెన్ వెంటతెచ్చుకోవాలన్నారు. హాల్ టికెట్పై ఫొటో ప్రింట్ కాకపోతే పాస్ఫొటో,ఆదార్ కార్డు తీసుకురావాలని ఆమె సూచించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

కాప్రా, మే 11: ఈసీఐఎల్ కమలానగర్ నీలం రాజశేఖర్ రెడ్డి భవన్లో ఆదివారం సీపీఐ ఉప్పల్ మండలం 4వ మహాసభల సందర్భంగా సీపీఐ ఉప్పల్ మండలానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సీపీఐ ఉప్పల్ మండల నూతన కార్యదర్శిగా టీ. సత్య ప్రసాద్, సహాయ కార్యదర్శి గా ఎం.డీ. బషీర్తో పాటు 35 మంది కౌన్సిల్ సభ్యులు, 17 మంది సహాయ కార్య వర్గ సభ్యులను ఎన్నుకున్నట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా సత్య ప్రసాద్, బషీర్ మాట్లాడుతూ మండలం లో సీపీఐని బలోపేతం చేసేందుకు నూతన కార్యవర్గం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారు .

మహిళ మృతదేహం లభ్యం

శామీర్ పేట్, మే 11: శామీర్పేట్ చెరువులో ఆదివారం ఓ మహిళ మృతదేహం లభ్యమైన ఘటన శామీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం ..రసూల్పురకు చెందిన కాయితపురం సుశీల(60), కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతుంది. శనివారం పనికి వెళ్తున్నానని బయటకు వెళ్లిన ఆమె మృతదేహం ఆదివారం శామీర్పేట్ చెరువులో కనిపించింది. మృతురాలి కొడుకు రాజలింగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

నెహ్రూనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా జగదీశ్

రామంతాపూర్, మే 11: రామంతాపూర్ నెహ్రూనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆదివారం ముత్తినేని జగదీశ్‌ను ఎన్నుకున్నారు. ముత్తినేని జగదీశ్ మాట్లాడుతూ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మైలార్‌దేవ్‌పల్లి, మే 11: చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..ఈనెల 9న దుర్గానగర్ చౌరస్తాలో అశోక్ లేలాండ్ వాహనంరోడ్డు దాటుతున్న గుర్తు తెలియని వ్యక్తిని ఢీకొట్టాడు. ఈ ఘటనలో ఆ వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు డాక్టర్లు పేర్కొన్నారు. మృతుడి వయస్సు 30–35 ఏండ్ల మధ్య ఉంటుందన్నారు. మృతుడి ఆచూకీ కోసం స్థానికంగా వాకాబు చేసినా ఎలా ంటి సమాచారం అందలేదన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి సంబంధికులు ఎవరైనా ఉంటే మైలార్‌దేవ్‌పల్లి పోలీసులను సంప్రదించాలని పోలీసులు కోరారు.

మాతృమూర్తులు దైవ సమానులు:ఎమ్మెల్యే



మచ్చ బొల్లారంలో మదర్స్ డే సందర్భంగా తల్లులకు చీరలు అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి మే 11: మాతృమూర్తులు దైవసమానులని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మాతృ మచ్చ బొల్లారం డివిజన్ హనుమాన్ టేకిడి వద్ద మాతృ దినోత్సవ సందర్భంగా శంకర శశాంక చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాతృ దినోత్సవ కార్యక్రమంలో శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసి , చీరలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తల్లి లేనిది మనం లేమని తన తల్లి కోరిక మేరకు ఉచితంగా అరుంధతి హాస్పిటల్ ను నడుపుతున్నానన్నారు. అందరికీ ఉచితంగా వైద్య సేవలు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రజిని , డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సౌమ్య, బీఆర్ఎస్ నాయకులు రమేష్, పవన్, మల్లికార్జున్, బీ.ఎస్ శ్రీనివాస్ రావు, స్వరూప రాణి,మధుసూదన్, బాలరాజు, సురేష్ ,శివ శంకర్, దేవేందర్, అరుణ్ పాల్గొన్నారు.

నరసింహస్వామి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి తదితరులు

నరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

నేరేడ్‌మెట్: గౌతంనగర్ డివిజన్ జేఎస్ఎల్ఎన్‌నగర్‌లోని శ్రీ జయగిరి లక్ష్మీనరసింహస్వామి ఈలయంలో జరుగుతున్న జయంత్యోత్సవాలకు స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రామయాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకన్న, రామయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ సందీప్‌కు నివాళి

ఘట్‌కేసర్, మే 11: సమాజ సంరక్షణలో భాగంగా విధినిర్వహణలో మృతి చెందిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ తిక్క సందీప్ అమరుడని పలువురు నాయకులు కొనియాడారు. ఘట్‌కేసర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి మృతి చెందిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ సందీప్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన వాడిగా సమాజ శ్రేయస్సు కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన సందీప్ త్యాగం మరువలేనిదన్నారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు నాయకులు నివాళులర్పించారు. ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు దాసు, నాయకులు సుదర్శన్ రెడ్డి, బాల్ రాజు, రాములు, రాజేష్ కుమార్, నర్సింగ్ రావు, గంగారాం, ఆంజనేయులు, గణేష్ గౌడ్, జగదీష్, సురేష్ గౌడ్, జహీరుద్దీన్, రామేశ్వర్ రావు, కృష్ణంరాజు, వెంకటేశ్వర్లు, నిఖిల్, కృష్ణ, లలిత్ తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ పట్టణంలో గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ సందీప్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

మాజీ ఎమ్మెల్యే కనకారెడ్డి చిరస్మరణీయుడు

అల్వాల్‌లోని పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

మల్కాజిగిరి, మే 11: మాజీ ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి చిరస్మరణీయుడని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

ఆదివారం అల్వాల్‌లోని పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కనకారెడ్డి 6వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ప్రమీల, కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, చింతల శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి గౌడ్, చం ద్రశేఖర్, శరన్‌గిరి, ప్రేమ్ కుమార్, శోభన్ బాబు, సాజిద్, సతీష్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తి తో యువత ముందుకు సాగాలి

శామీర్ పేట్, మే 11 : క్రీడా స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని అలియాబాద్ మాజీ సర్పంచ్, టోర్నమెంట్ నిర్వాహకుడు కంటం కృష్ణారెడ్డి అన్నారు. అలియాబాద్ సాయిరాం టీమ్ సభ్యులైన ధర్మేందర్, రమేష్, శ్రీరాములు జ్ఞాపకార్థం నిర్వహించిన శ్రీ సాయిరామ్ యూత్ అసోసియేషన్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. టోర్నీ విజేతలుగా గుడ్ విల్స్ టీమ్ నిలువగా రూ. 5000 శ్రీహరి, రన్నరగా నిలిచిన వాలీబాల్ టీమ్‌కు రూ. 2500 లను సుదీర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగమల్లారెడ్డి, ఆనంద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి:'బండారి'

రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ సౌమ్యమిశ్రాను కలిసిన అనంతరం జైలు అధికారులతో మాట్లాడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

చర్లపల్లి, మే 11:చర్లపల్లి డివిజన్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ, భగవాన్ కాలనీ, కృష్ణానగర్, ఎంఆర్ఆర్ కాలనీల్లో నుంచి భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో స్థానికులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యను ఆదివారం జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రాకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వివరించడంతో వెంటనే ఆమె డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను జైళ్ల శాఖ డీజీ సౌమ్యమిశ్రాకు వివరించడంతో ఆమె సానుకూలంగా స్పందించిందని, వెంటనే సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారన్నారు.

అదేవిధంగా డ్రైనేజీ సమస్యను హోంశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రవి గుప్తా దృష్టికి తీసుకువెళ్లామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేశ్‌గౌడ్, గిరిబాబు, నర్సింహ, ఆనంద్ రాజుగౌడ్, పరుశురాం పాల్గొన్నారు.

వీరజవాన్ల విజయాన్ని కాంక్షిస్తూ సుదర్శన హోమం

ఏఎస్‌రావునగర్ డివిజన్ ల్యాండ్ మార్క్ అపార్ట్‌మెంట్‌లో 'సుదర్శన హోమం' నిర్వహిస్తున్న దృశ్యం

కాప్రా: భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధంలో పోరాడుతున్న వీర జవానుల క్షేమాన్ని, యుద్ధంలో ఘన విజయాన్ని సాధించాలని ఆకాంక్షిస్తూ ఆదివారం ఏఎస్‌రావు నగర్ డివిజన్ కనకధారా ల్యాండ్ మార్క్ అపార్ట్మెంట్ వాసులు 'గణపతి హోమం','సుదర్శన హోమం', 'మృత్యుంజయ హోమం' నిర్వహించారు. బ్రహ్మశ్రీ అదరాసుపల్లి భరత్ కుమార్ శర్మ, తీగుళ్ల సాకేత్ రామశర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ హోమానికి అపార్ట్మెంట్ వాసులతోపాటు పరిసర కాలనీల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై దేశభక్తిని చాటుకున్నారు. సైనికులు క్షేమంగా ఉండాలని, శత్రువులపై ఘన విజయం సాధించాలని కోరుతూ కాలనీ వాసులు ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా యుద్ధంలో మన సైనికులు ఇంతవరకు సాధించిన విజయాలను గూరించి మహా భాగ్యనగర్ బ్రాహ్మణ సేవా సమితి వ్యవస్థాపకులు ఏ.శ్యామ్ మోహన శర్మ, అపార్ట్మెంట్ వాసి నాగేశ్వర రావు వివరించారు.

హౌసింగ్ బోర్డు రోడ్డుకు మోక్షమెప్పుడో?

హౌసింగ్ బోర్డు కాలనీలో ఐదునెలల క్రితం రోడ్డును తవ్వి వదిలేసిన దృశ్యం

- ఇబ్బందికరంగా మారిన జీవనం
- దెబ్బ తిన్న వ్యాపారాలు

మేడ్చల్, మే 11 : మేడ్చల్ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ రోడ్డుకు ఎప్పుడు మోక్షం కల్గుతుందా అని స్థానికులు, ఆ వార్డులోని వ్యాపారులు ఎదురు చూస్తున్నారు. హౌసింగ్ బోర్డు రోడ్డును దాదాపు ఐదు నెలల కిందట తవ్వి, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అభివృద్ధిలో భాగంగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటును ఎవరూ కాదనలేరు. కానీ నిర్మాణంలో జరుగుతున్న జాప్యం మాత్రం ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. మేడ్చల్ పట్టణంలో ఉన్న ప్రధాన రహదారుల్లో ఇదే ప్రధానమైన రహదారి. దాదాపు కిలో మీటరన్నర పొడువు ఉన్న ఈ దారిలో కిరాణం, స్టేషనరీ, హోటళ్లు, ఫుట్‌వేర్, బట్టలు తదితర దుకాణాలు వందల సంఖ్యలో ఉన్నాయి. డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణ సమయంలో రోడ్డును పూర్తిగా మూసేశారు. పైపులైన్ వేసిన తర్వాత ఎన్నో రోజులకు దారిని తెరిచారు. అప్పుడు కూడా రోడ్డును నిర్మించని కారణంగా పాదచారులు మాత్రమే వెళ్లగలిగారు. ద్విచక్ర వాహనదారులు కష్టంగా వెళ్లగలిగినా, కారులు, ఇతర వాహనాలు మాత్రమే వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. దుమ్ము, దూళి ఇళ్లు, దుకాణాల్లోకి వచ్చి, అనారోగ్య పరిస్థితులు తలెత్తాయి. వ్యాపారాలైతే 50శాతానికి పడిపోయాయి. రోడ్డు దుస్థితిపై స్థానికులు, వ్యాపారులు అందోళన వ్యక్తం చేస్తూ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించడంతో తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇటీవల గుంతల మయంగా మారిన రోడ్డును కంకర, వెట్‌మిక్స్‌తో నింపారు. అయినా ప్రజలు రాక, పోకలు పెద్దగా మెరుగు కాలేదు. ఇబ్బందులు తొలగిపోలేదు. కాగా తాజాగా తుమ్మ చెరువు కట్ట నుంచి కొంత దూరం డ్రైనేజీ పైపులైన్ కోసం రోడ్డును తవ్వారు. ఇదే దారిలో వేసిన ముందు భాగంలో వేసిన డ్రైనేజీ నిర్మాణం అనుభవం దృష్ట్యా స్థానికులు అమ్మో ఈ పనులు ఎప్పుడు పూర్తవుతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పనులు పూర్తి చేయకపోతే దుమ్ము, దూళితో అనారోగ్యం పాలవడమే కాకుండా వ్యాపారాలు పూర్తిగా పడిపోయిన బతకడమే కష్టంగా మారుతుందని వాపోతున్నారు.

వచ్చే వారం పనులు ప్రారంభం

వచ్చే వారం పనులు ప్రారంభం అవుతాయి. ఇప్పటికే వెట్‌మిక్స్ వేసి ఉంచాం. రోడ్డు సెట్ కావడానికి కొన్ని రోజులు పనులు అపాం. సోమ, మంగళవారాల్లో పనులు ప్రారంభమైతే రెండు, మూడు రోజుల్లో పనులు పూర్తవుతాయి. బీటీ రోడ్డు కావడంతో వెంటనే అందుబాటులోకి వస్తుంది.

-విజయలక్ష్మి, డీఈఈ, మేడ్చల్

15 రోజుల్లో పూర్తి చేస్తామన్నారు

డ్రైనేజీ కోసం రోడ్డును తవ్వే సమయంలో 15రోజుల్లో పనులు పూర్తి చేస్తామన్నారు. కానీ ఐదు నెలలైనా పనులు పూర్తి కాలేదు. రోడ్డుపై వేసిన కంకరతో వాహనదారులు స్కిడ్డై పడిపోతున్నారు. వాహనాలు వెళ్తుంటే కంకర దుకాణాల పక్కన నిల్చున్న వ్యక్తులకు తలుగుతుంది. వాహనాలు పూర్తిగా దెబ్బతింటున్నాయి. వ్యాపారాలైతే పూర్తిగా పడిపోయాయి. గోంతులోకి దుమ్ము చేసి, అనారోగ్యం బారిన పడుతున్నాం. సాధ్యమైనంత తొందరగా పనులను పూర్తి చేయాలి.

-శేఖర్, కిరాణా వ్యాపారి, హౌజింగ్ బోర్డు కాలనీ

వ్యాపారం పూర్తిగా దెబ్బ తిన్నది

బతకడం కష్టంగా మారింది. వ్యాపారం పూర్తిగా దెబ్బతిన్నది. అప్పటికి ఇప్పటికి సగం కూడా నడవటం లేదు. వేరే ఆధారం లేక ఇక్కడే వ్యాపారం చేయాల్సి వస్తుంది. ప్రజల రాకపోకలు తగ్గిపోయాయి. దుమ్ము, దూళి పడుతుందని మిర్చి బజ్జీలను కొనడం లేదు. వెంటనే పనులను పూర్తి చేస్తే వ్యాపారం పెరిగి, ఉపాధికి ఇబ్బంది ఉండదు, ఇబ్బందులు తొలగిపోతాయి.

-మాధవి, మిర్చి బజ్జీ వ్యాపారి, హౌసింగ్ బోర్డు కాలనీ

సోషల్ మీడియాలో పోస్టులపై జాగ్రత్త

కీసర పోలీసుస్టేషన్‌లో రాజకీయ నాయకులతో కలిసి నిర్వహిస్తున్న శాంతి సమావేశంలో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్

కీసర: సోషల్ మీడియాలో పోస్టులను పెట్టేటప్పుడు జాగ్రత్తగా ఆలోచించి పోస్టులను పెట్టాలని సీఐ శ్రీనివాస్ సూచించారు. కీసర పోలీసుస్టేషన్‌లో ఆదివారం పలు రాజకీయ పార్టీల నేతలు, యూత్‌తో సీఐ శాంతి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువకులు ప్రధానంగా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు.సమాజానికి ఉపయోగపడే మంచి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు. అపరిచిత వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్, నాకులు రమేశ్‌గుప్త, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, కృష్ణయాదవ్, కుమ్మరి ఆంజనేయులుతో పాటు పలువురు పాల్గొన్నారు.

సంగీతం మానసిక ఆనందానికి దోహదం

హిమాయత్ నగర్, మే 11: సంగీతం మానసిక ఆనందాన్ని అందిస్తుందని నిత్య గాన తపస్వి డాక్టర్ చింతలపూడి త్రినాథరావు అన్నారు. ఆదివారం హిమాయత్‌నగర్ లోని శారదా కల్చరల్ లైవ్ స్టూడియోలో శ్రీ శారదా మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో జంట నగరాల ప్రముఖ గాయనీ గాయకులతో సినీ సంగీత విభావరి జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. అలసిన మనసుకు సంగీతం సాంత్వన చేకూరు స్తుందని, గానం తనకు ఆరో ప్రాణమని తెలియజేశారు. అర్చన వెంకటేశ్వర రావు, నాగేశ్వర రావు, చిన్న, అచ్యుత, లలిత, కార్తికేయలు ఆలపించిన సినీ గీతాలు శ్రోతలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, బి.ఎం. నాయుడు, ఉదయ్ కుమార్,సంస్థ వ్యవస్థాపకురాలు శారద పాల్గొన్నారు.

హిమాయత్ నగర్‌లోని మ్యూజిక్ అకాడమీలో గాయనీ,గాయకులను సత్కరిస్తున్న త్రినాథరావు

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా, నా క్లయింట్ కనుకుంట గ్రామం, గుమ్మడిదల మండలం, సంగారెడ్డి జిల్లా వద్ద గల సర్వే నెం.163/1లో ఎ.0-10 గుంటలు, సర్వే నెం.165లో ఎ.0-35 గుంటలు, సర్వే నెం.165లో ఎ.2-10 గుంటలు, సర్వే నెం.164లో ఎ.0-25 గుంటలు, సర్వే నెం.130లో ఎ.2-20 గుంటలు, సర్వే నెం. 124లో ఎ.15-18 గుంటలు, సర్వే నెం.165/Aలో ఎ.3-00 గుంటలు, సర్వే నెం.103/Aలో ఎ.1-11 గుంటలు, సర్వే నెం.132/A1లో ఎ.0-14 గుంటలు, సర్వే నెం.132/A2లో ఎ.0-14 గుంటలు, సర్వే నెం.132/E5లో ఎ.0-23 గుంటలు, సర్వే నెం.132/A1లో ఎ.0-20 గుంటలు, సర్వే నెం.132/A1లో ఎ.0-14 గుంటలు, సర్వే నెం.164లో ఎ.0-26 గుంటలు మరియు సర్వే నెం.164/A/1లో ఎ.1-12 గుంటలు విస్తీర్ణం గల ఎ.21-14 గుంటలు మొత్తం విస్తీర్ణపు భూమి డెవలప్‌మెంట్ చేపట్టాలని ఉద్దేశిస్తున్నారు. పై సదరు భూమి మెసర్స్ పూతోట్ట ఫామ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి స్వంతమైనది మరియు స్వాధీనతలో కలదు. ఎవరికైనా పైన తెలిపిన సదరు భూమిపై ఏదేని క్లెయింలు, టైటిల్స్, ప్రయోజనం లేదా ప్రతిపాదిత డెవలప్‌మెంట్‌కు ఏదేని అభ్యంతరం కలిగి ఉన్నచో వారు ఈ ప్రచురణ తేదీనుండి 7 (ఏడు) రోజులలోగా దిగువ సంతకందారుకు వారి అభ్యంతరాలను పంపవల్సిందిగా సూచించడమైనది, లేనిచో నా క్లయింట్ సదరు ఆస్తి ప్రతిపాదిత డెవలప్‌మెంట్‌తో ముందుకు సాగుతారు మరియు సదరు భూమి యజమానుల నుండి రిజిస్టర్డ్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ (DAGPAs)ను ఎగ్జిక్యూట్ చేయబడును. ఆతరువాత అందిన అభ్యంతరాలు/క్లెయింలు చెల్లవు మరియు నా క్లయింట్ వాటికి కట్టుబడి ఉండరు.

సం/- పి.వెంకట్ రెడ్డి
అడ్వకేట్
ఇం.నెం.1-8-678/16, పద్మ కాలనీ,
నల్లకుంట, హైదరాబాద్-44
హైదరాబాద్
తేది: 11-05-2025

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా, నా క్లయింట్ కనుకుంట గ్రామం, గుమ్మడిదల మండలం, సంగారెడ్డి జిల్లా వద్ద గల సర్వే నెం.116/A1లో ఎ.2-05 గుంటలు, సర్వే నెం.116/A2లో ఎ.2-05 గుంటలు, సర్వే నెం.116/A3/1లోఎ.2-05 గుంటలు, సర్వే నెం.116/A3లో ఎ.2-05 గుంటలు, సర్వే నెం.116/Bలో ఎ.3-12 గుంటలు, సర్వే నెం. 116/Cలో ఎ.3-11 గుంటలు, సర్వే నెం.114/Aలో ఎ.1-13 గుంటలు, సర్వే నెం.114/Bలో ఎ.1-12 గుంటలు, సర్వే నెం.114/Aలో ఎ.2-00 గుంటలు, సర్వే నెం.113/B2లో ఎ.4-16 గుంటలు, సర్వే నెం.113/Aలో ఎ.6-21 గుంటలు, సర్వే నెం.113/Aలో ఎ.1-05 గుంటలు, సర్వే నెం.113/Bలో ఎ.2-06 గుంటలు, సర్వే నెం.113A, Bలో ఎ.3-12 గుంటలు, సర్వే నెం.115లో ఎ.3-16 గుంటలు, సర్వే నెం.104/Aలో ఎ.1-00 గుంటలు మరియు సర్వే నెం.104/A/1లో ఎ.0-20 గుంటలు విస్తీర్ణం గల ఎ.42-04 గుంటలు మొత్తం విస్తీర్ణపు భూమి డెవలప్‌మెంట్ చేపట్టాలని ఉద్దేశిస్తున్నారు. పై సదరు భూమి మెసర్స్ రోహిని హై-టెక్ ఆగ్రో ఫామ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి స్వంతమైనది మరియు స్వాధీనతలో కలదు.
ఎవరికైనా పైన తెలిపిన సదరు భూమిపై ఏదేని క్లెయింలు, టైటిల్స్, ప్రయోజనం లేదా ప్రతిపాదిత డెవలప్‌మెంట్‌కు ఏదేని అభ్యంతరం కలిగి ఉన్నచో వారు ఈ ప్రచురణ తేదీనుండి 7 (ఏడు) రోజులలోగా దిగువ సంతకందారుకు వారి అభ్యంతరాలను పంపవల్సిందిగా సూచించడమైనది, లేనిచో నా క్లయింట్ సదరు ఆస్తి ప్రతిపాదిత డెవలప్‌మెంట్‌తో ముందుకు సాగుతారు మరియు సదరు భూమి యజమానుల నుండి రిజిస్టర్డ్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ (DAGPAs)ను ఎగ్జిక్యూట్ చేయబడును. ఆతరువాత అందిన అభ్యంతరాలు/క్లెయింలు చెల్లవు మరియు నా క్లయింట్ వాటికి కట్టుబడి ఉండరు.

సం/- పి.వెంకట్ రెడ్డి
అడ్వకేట్
ఇం.నెం.1-8-678/16, పద్మ కాలనీ,
నల్లకుంట, హైదరాబాద్-44
హైదరాబాద్
తేది: 11-05-2025

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా,నా క్లయింట్ కనుకుంట గ్రామం, గుమ్మడిదల మండలం, సంగారెడ్డి జిల్లా వద్ద గల సర్వే నెం.987లో ఎ. 0-18 గుంటలు, సర్వే నెం.986లో ఎ.0-15 గుంటలు, సర్వే నెం.989లో ఎ.3-21 గుంటలు, సర్వే నెం.988లో ఎ.1-21 గుంటలు, సర్వే నెం.985లో ఎ.1-36 గుంటలు, సర్వే నెం.986/A/1లో ఎ. 0-02 గుంటలు, సర్వే నెం.986/A2/2లో ఎ.0.00.75 గుంటలు, సర్వే నెం.986/A2/1లో ఎ.0-02.25 గుంటలు, సర్వే నెం.987/Aలో ఎ.0.02.75 గుంటలు, సర్వే నెం.987/B2 లో ఎ.0.02.50 గుంటలు, సర్వే నెం.985/Aలో ఎ.0-12 గుంటలు, సర్వే నెం.985/Aలో ఎ. 0-13 గుంటలు, సర్వే నెం.985/Aలో ఎ.0-20 గుంటలు మరియు సర్వే నెం.985/Aలో ఎ. 0-26 గుంటలు విస్తీర్ణం గల ఎ. 9-32.25 గుంటలు మొత్తం విస్తీర్ణపు భూమి (శ్రీ సుదీర్ నాయర్‌కి స్వంతమైనది మరియు స్వాధీనతలో కలదు)ని మరియు కనుకుంట గ్రామం, గుమ్మడిదల మండలం, సంగారెడ్డి జిల్లా వద్ద గల సర్వే నెం.125లో ఎ.17-09 గుంటలు, సర్వే నెం.143లో ఎ.18-00 గుంటలు మరియు సర్వే నెం.141/Cలో ఎ.2-10 గుంటలు విస్తీర్ణం గల ఎ. 37-19 గుంటలు మొత్తం విస్తీర్ణపు భూమి (శ్రీ సునిల్ నాయర్‌కి స్వంతమైనది మరియు స్వాధీనతలో కలదు)ని డెవలప్‌మెంట్ చేపట్టాలని ఉద్దేశిస్తున్నారు.
ఎవరికైనా పైన తెలిపిన సదరు భూమిపై ఏదేని క్లెయింలు, టైటిల్స్, ప్రయోజనం లేదా ప్రతిపాదిత డెవలప్‌మెంట్‌కు ఏదేని అభ్యంతరం కలిగి ఉన్నచో వారు ఈ ప్రచురణ తేదీనుండి 7 (ఏడు) రోజులలోగా దిగువ సంతకందారుకు వారి అభ్యంతరాలను పంపవల్సిందిగా సూచించడమైనది, లేనిచో నా క్లయింట్ సదరు ఆస్తి ప్రతిపాదిత డెవలప్‌మెంట్‌తో ముందుకు సాగుతారు మరియు సదరు భూమి యజమానుల నుండి రిజిస్టర్డ్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కమ్